


RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA




Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 30 | volume: 1, Issue: 30 | బుధవారం 27 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00

# సుంకాలు సంకటమే



అహ్మదాబాద్: అమెరికా నుంచి భారత్‌పై 50 శాతం సుంకాల విధింపు ఆందోళనకరమే, మనపై ఆర్థిక ఒ త్తిడి పెరుగుతుందని ప్రధాని నరేంద్ర మోడీ అంగీకరించారు. అయితే భయపడేది లేదు, మనం ఈ పరిస్థితిని ధైర్యంగానే భరించి ఎదుర్కొంటామని ప్రధాని మోడీ సోమవారం గుజరాత్‌లో చెప్పారు. రెండు మూడు రోజులలో భారత్‌పై అమెరికా భారీ సుంకాల అమలు దశలో ఆయన తొలిసారిగా ట్రంప్ టారీఫ్‌ల పై స్పందించారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు మనం శక్తిని పుంజుకోవల్సి ఉందని చెప్పారు. ఇందుకు ఉ న్న పలు మార్గాలను , మనం నమ్మాల్సిన స్వదేశీ, ఆ త్మనిర్భరతలను మరింతగా పెంచుకోవల్సి ఉందని ప్రధాని చెప్పారు. మన కాళ్ల మీద మనం నిలబడే ఆత్మస్థయిర్యానికి ఈ గుజరాత్ నేల ఎంతో ప్రేరణ ఇచ్చిందని చెప్పిన మోడీ ఈ సందర్భంగా భగవానుడు శ్రీకృష్ణుడిని, మహాత్మా గాంధీని ప్రధానంగా ప్రస్తావించారు. అక్కడి నుంచి ఒత్తిడి నిజమే అయితే ఈ క్రమంలో మనం రాజీపడే ప్రసక్తే లేదని , మన రై తులు , చిన్న పరిశ్రమల వారు, పాడి రైతుల ప్రయోజనాల విషయంలో వెనుకంజ వేసేది లేదని స్పష్టం చే శారు. సాధ్యమైనంత త్వరలో పరిష్కారం కనుగోనడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గుజరాత్‌లో ప లు బహుళస్థాయి ప్రాజెక్టుల ప్రారంభోత్సవానికి వ చ్చిన సందర్భంగా ప్రధాని మాట్లాడారు. ఈ నెల 29 నుంచి ట్రంప్ వేసిన 50 శాతం సుంకాల అమలుకు రంగం సిద్ధం అయింది. ఇప్పుడు తలేత్తే విపరీత సుం కాల పరిస్థితిని మనం భరించాల్సి ఉంటుంది. గట్టెక్కే మార్గాలను అలవర్చుకోవల్సి ఉంటుంది. స్వదేశీ ని నాదం మరింతగా ఇనుమడించాలి. అత్యధిక స్థాయి లో ఇక్కడి ఉత్పత్తుల వాడకానికి దిగాలి. భారత్ నిర్మిత సరుకులనే కొందాం అనే మంత్రంతో ముందుకు సాగాల్సి ఉందని ప్రధాని పిలుపు నిచ్చారు. ఇకనైనా వ్యాపారులు తమ దుకాణసముదాయాల ముందు తాము కేవలం స్వదేశీ సరుకులనే విక్రయిస్తామనే పెద్ద బోర్డులను పెట్టాల్సి ఉందని చెప్పారు. తనకు లక్షలాది మంది జనం ఆశీస్సులు, ప్రేమ ఆదరణలు ఉన్నాయని, ఇంతకంటే కావల్సిన దేమిటని ప్రశ్నించారు. ప్రధాని మోడీ రాక సందర్భంగా అహ్మదాబాద్‌లో సాయంత్రం పెద్ద ఎత్తున రోడ్‌షో సాగింది. దీనిపై ప్రధాని స్పందించారు.


# స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు




- నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్...
- ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తాం...
-ఎన్నికల సంఘం...

హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం తన కసరత్తును రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.

# నాగారం భూములపై హైకోర్టు విచారణ



హైదరాబాద్: మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామానికి చెందిన వివాదాస్పద భూముల విషయంపై హైకోర్టులో విచారణ జరగింది. బిర్ల మహేశ్ అనే పిటిషనర్ దాఖలు చేసిన కేసులో ఈ భూములపై ప్రభుత్వ స్పందనను న్యాయస్థానం పరిశీలించింది. సర్వే నంబర్ 194లో 383 ఎకరాలు, 195లో 370 ఎకరాలు ఉన్నాయని హైకోర్టుకు ప్రభుత్వ న్యాయవాది మురళీధర్ రెడ్డి తెలిపారు. అయితే, వీటిలో కేవలం 95.24 ఎకరాలు మాత్రమే నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన భూములన్నీ పట్టా భూములు అని స్పష్టం చేసిన జనరల్ ప్లీడర్, నిషేధిత భూములపై ఇప్పటివరకు ఎలాంటి లావాదేవీలు జరగలేదని కోర్టుకు వెల్లడించారు. కానీ, పిటిషనర్ బిర్ల మహేశ్ తన పిటిషన్‌లో, నిషేధిత భూములకు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పట్టాలు ఇచ్చారంటూ ఆరోపించారు. ఈ క్రమంలో పట్టాలు మంజూరు చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోర్టును కోరారు. పరిస్థితిని పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేశారు.

# ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు



- లింగంపల్లి నుంచి వస్తుండగా బస్టాండ్ వద్ద ఆగిపోయిన బస్సు...
- స్టార్ట్ కాకపోవడంతో ప్రయాణికులను దించేసిన డ్రైవర్...
- బాగుచేసే ప్రయత్నంలో ఒక్కసారిగా చెలరేగిన మంటలు...
- డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం...
- బస్సు ముందు భాగం పూర్తిగా దగ్ధం...

నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన మెహిదీపట్నంలో మంగళవారం ఉదయం పెను ప్రమాదం తృటిలో తప్పింది.

# ప్రియుడి మోజులో భర్తను చంపేసిన భార్య

- మూర్ఛ కారణంగా మృతి చెందాడని నమ్మించే ప్రయత్నం...
- గల్ఫ్ నుంచి వచ్చిన కుమారుడికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు..
- విచారణలో నేరాన్ని అంగీకరించిన భార్య, ప్రియుడు...




తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లా, సోన్ మండలంలోని వెల్మల్‌లో ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వివాహేతర సంబంధం మోజులో ఒక మహిళ తన భర్తను హత్య చేసింది. భర్త మూర్ఛతో మరణించాడని ఆమె నమ్మించే ప్రయత్నం చేసినప్పటికీ, కుమారుడికి అనుమానం రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

# దేశవ్యాప్తంగా న్యాయావాదులపై పెరిగిపోతున్న దాడులు



- దాడులను సహించేది లేదు...
- న్యాయవాదుల నిరసన.. విధుల బహిష్కరణ...

మహబూబ్‌నగర్ : రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా న్యాయావాదులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, అటువంటి దాడుల జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపాలని మహబూబ్నగర్ న్యాయవాద సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు కోరారు. కూకట్‌పల్లి న్యాయవాద సంఘంలోని ఓ న్యాయవాది విధులను అడ్డుకొని, అతనిపై విచక్షణారహితంగా దాడి చేసిన ఘటనను నిరసిస్తూ మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. న్యాయవాదులకు రక్షణగా ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. న్యాయవాదిపై దాడికి బాధ్యులైన వారందరిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ పంపాలని డిమాండ్ చేశారు. న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి, సీనియర్ న్యాయవాది ఎంపీ వెంకటేశ్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన న్యాయవాద వృత్తిలో ఉన్న న్యాయవాదుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం సరికాదన్నారు. భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు జరగకుండా రాసిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. కార్యక్రమంలో కోశాధికారి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.







# అక్టోబర్ లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్ ....**
**-అగ్రహారం అంజన్న ఆలయం వద్ద పనుల పరిశీలన....**

**వేములవాడ, ఆగస్టు – 26 ( మన వార్త ప్రతినిధి)** అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న అక్టోబర్ లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ ఇటీవల మొదలు పెట్టగా, కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ పంచాయతీ రాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# 11 వ వార్డులో ఆహార భద్రత కార్డుల పంపిణి



**జహీరాబాద్, ఆగష్టు 26 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం 11 వ వార్డు హమాలీ కాలనీలో లబ్దిదారులకు ఆహార భద్రత కార్డులను అందించారు. పట్టణ 44 వ చౌక ధరల పంపిణీ కేంద్రం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాములు నేత మాట్లాడుతూ అర్హులైన 180 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పి రాములు నేత తో పాటు నాయకులు మాధవరెడ్డి, నగేష్, వీరన్న, వార్డు ఆర్పీలు వరలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం...



**-టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి......**

**చేగుంట ఆగష్టు 26 (మన వార్త ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు, చేగుంట మండల కేంద్రం తో పాటు వడియారం గ్రామాలలో పివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని రసాయన పదార్థాలతో తయారుచేసిన ఘనపతులను వాడకుండా మట్టి గణపతులను వాడాలని టీపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి అన్నారు, రసాయన పదార్థాలతో తయారు చేసిన గణపతులను చెరువులలో నిమజ్జనం చేస్తే చేపలు మృతి చెందడం జరుగుతుందని, నీరు కలుషితమై పశువులు కూడా తాగలేకపోతాయని ఎవరైనా చెరువులోకి వెళ్లి స్నానం చేస్తే వారికి చర్మ వ్యాధులు వ్యాపిస్తాయని ఆయన అన్నారు, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా మట్టి గణపతిని పూజించి చెరువులో నిమజ్జనం చేయాలని మట్టి గణపతిని పూజించి చెరువులో నిమర్జనం చేస్తే ఎలాంటి పర్యావరణ హాని జరగదని ఆయన అన్నారు, పర్యావరణం అనుకూలంగా ఉండేందుకే మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో డీలిమిటేషన్ కమిటి సభ్యులు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి, టిపిసిసి నాయకుడు రావిపల్లి శ్రీధర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పెంటారెడి డిసిసి ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ నాయకుడు అందె రాజిరెడ్డి సీనియర్ నాయకులు నల్లా మధుసూదన్ రెడ్డి,ఆది బాలక్రిష్ణ దుద్దెడ స్వామి,ధార సత్యనారాయణ,ధశరథ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన6 గ్యారంటీలు అమలు చేయాలి



**-గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్...**

**గజ్వేల్ ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ ఎంపీ శ్రీ మదవనేని రఘునందన్ రావు అన్న గారి జిల్లా రథ సారథి భైరి శంకర్ ముదిరాజు గారి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ గజ్వేల్ మండల శాఖ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని తహశీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనగా రైతు 2లక్షల రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు గాని పెన్షన్ 2000 నుంచి 4000 పెంపునకు గాని వికలాంగుల పింఛన్ల గాని మహిళలకు 2500 భృతి గాని ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు నిర్వాహంలో అవకతవకలు జరుగకుండా అర్హులకు మాత్రమే లబ్ధి పొందేలా చూడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్ మండల సినియర్ నాయకులు వాంజరి రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్ చెప్యాల వెంకటరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి లు ఇప్ప స్వామి బారు అరవింద్ మండల ఉపాధ్యక్షులు భీనమైన ప్రభాకర్, శాతం స్వామి మండల కార్యదర్శి కూర స్వామి బీజేవైఎం నాయకులు అనిల్ మండల నాయకులు భాస్కర్ రెడ్డి కర్నాల శ్రీనివాస్ గణపతి బాచిని శివ ప్రసాద్ రామస్వామి బాసు రాజు అరవింద్ రెడ్డి మహెష్ కనకయ్య మల్లేశం మహెందర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ



**గజ్వేల్ ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ రాధాకృష్ణ జన్మదిన వేడుకలు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ మంగళవారం 5 వ సంవత్సరం 57 వ రోజుకు చేరుకుంది, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్త,లయన్ దుర్గా ప్రసాద్,లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,లయన్ గుడాల రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా వారిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అనంతరం అల్పాహారం, అరటి పండ్లు, బ్రెడ్ పంపిణి చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ నంగునూరి సత్యనారాయణ,లయన్ నేతి శ్రీనివాస్,లయన్ కుమార స్వామి, లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ తాటి రాములు,లయన్ శ్రీధర్, దుబకుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ




**గజ్వేల్ ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి** మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లైన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా లయన్ సంజయ్ గుప్తా మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుతుందని మట్టి గణపతి విగ్రహాలు పర్యావరణానికి మేలు చేకూరుస్తాయని పెద్దకొల్లు సంవత్సరాలుగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు పాత్రులు కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్,లయన్ దుర్గా ప్రసాద్,లయన్ మల్లేశం గౌడ్, లయన్ నాగేంద్రం,లయన్ డాక్టర్ కుమారస్వామి,లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ తాటి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నిధులతో సింగసముద్రం పెద్ద కాలువ పుటిక తీత పనులు ప్రారంభం...



**గంభీరావుపేట. ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి..** గంభీరావుపేట మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే, కేటీఆర్ నిధులతోసింగసముద్రం పెద్ద కాలువ, పుటిక తీత పనులు మరియు ముళ్ళపదలు పనులు ప్రారంభించారు, బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కాలువలో ముళ్ళ పొదలు, మట్టి పేరుకుపోయి రైతుల పంట పొలాలకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారని, దాదాపు ఈ పుటిక ముళ్లపదలు తొలగించడం వల్ల ఈ కాల్వ ద్వారా 2000 ఎకరాలు నీరు అందుతుందని, అంతేకాకుండా పొన్నాలపల్లి లక్ష్మీపూర్, ఎల్లారెడ్డిపేట మండలం వరకు నీరు పోయి పంట పొలాలకు నీరు అందుతుందని దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని, తెలిపారు, కాల్వ కింద ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, టౌన్ అధ్యక్షుడు, వెంకట్ యాదవ్, అభిలాష్, కమలాకర్ రెడ్డి, కూర సురేష్, మీను, నాగరాజు గౌడ్, చిట్టెంపెల్లి రాజు, వేణు, బి ఆర్ ఎస్ నాయకులు, రైతులుహాపాల్గొన్నారు

# రేషన్ డీలర్ల కమిషన్ ను ఇవ్వాలి



**-డిప్యూటీ తహసీల్దార్ కీ వినతిపత్రం సమర్పించిన...**
**-కోహెడ మండల రేషన్ డీలర్స్...**

**కోహెడ, ఆగష్టు 26 మన వార్త రిపోర్టర్** రేషన్ డీలర్లకు రావాల్సిన ఐదు మాసాల కమిషన్ ప్రభుత్వం వెంటనే అందించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా కోహెడ మండల డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర కీ వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రేషన్ డీలర్స్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు సంబందించిన కమిషన్ రావల్సి ఉండన్నారు. కమిషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కమిషన్ రాకుండా పోవడంతో డీలర్లు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డీలర్లకు ఇచ్చే కమిషన్ వేర్వేరుగా కాకుండా పాత పద్ధతి ప్రకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# డిగ్రీ పీజీ కళాశాలలో మట్టి గణపతుల తయారీ...




**గంభీరావుపేట ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈ సి ఓబోటనీ, కెమిస్ట్రీ, డబ్ల్యూ ఈసీవారి సంయుక్త ఆధ్వర్యంలో , కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన మట్టి గణపతులను విద్యార్థుల చేత తయారు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడంలోనే అసలైన భక్తి దాగి ఉందని చాటి చెప్పడానికి మట్టి వినాయకుల విగ్రహాలను తయారుచేసి పూజించటం వల్ల పర్యావరణానికి హాని కలగదని తెలిపారు. మట్టి గణపతుల విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్కాజ్గిరి ఎమ్మెల్యే చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఆగస్ట్ 25 మన వార్త** :మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా అందజేశారు. అల్వాల్ డివిజన్‌కు చెందిన భగీరథ్ 40,500,వెంకటాపురం డివిజన్‌కు చెందిన తిరుపతి 60,000,జగదీశ్వర్ రాజారాం,16,500సామాన్య ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఉపశమనాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ సంకల్పబలానికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ: రాజ్ జితేందర్ నాథ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 మన వార్త** : అల్వాల్ సర్కిల్ లో వినాయక చవితి వేడుకలలో భాగంగా 133 డివిజన్ పరిధి లోని పలు కాలనీలలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ. స్థానిక ప్రజలు ఎంతో సానుకూలంగా స్పందించారు. పర్యావరణానికి హితమైన మట్టి విగ్రహాలతో గణేశుడిని ఇంటికి ఆహ్వానించేందుకు సంతోషం వ్యక్తం చేశారు. వినాయక చవితి అనేది భక్తి, ఆనందం, ఐకమత్యానికి ప్రతీక. ఈ పండుగ సందర్భంలో కుటుంబాలు, సమాజం అంతా కలసి, గణపతిని ఆహ్వానించి ఆయుష్షు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సౌభ్రాతృత్వం కోసం ఆశీర్వాదాలు కోరుతారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా, మన సాంప్రదాయాలను కూడా కొనసాగించడం జరుగుతుంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలకు సన్మానం



**గజ్వేల్ ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇటీవల హైదరాబాదులో ప్రజాబంధు అవార్డు అందుకున్న గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, డాక్టరేట్ స్వీకరించిన ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ కు చిరు సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య, గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు అయిత సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, గుడాల శేఖర్,శ్రీహరి, సిరిపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో దమ్మున్న మొగాడు రేవంత్ రెడ్డి



**-బిఆర్ఎస్ పార్టీలో....**

**-మూడు ముక్కలాట.......**

**-కేంద్ర నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా సమస్య...**

**-మోదీని విమర్శించేందుకు భయపడుతున్న కేటీఆర్.....**

**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్....**

**గజ్వేల్ ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి**

రాష్ట్రంలో దమ్మున్న మగాడు రేవంత్ రెడ్డి కాగా, ఓయూలో అడుగుపెట్టి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం రిమ్మనగూడ శివారులో డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఉస్మానియా యూనివర్సిటీని భ్రష్టు పట్టించగా, చెక్కదిద్దే క్రమంలో అడుగుపెట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలతో ముందుకెళ్తున్నట్టు స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు తమ పార్టీలో కొనసాగుతున్న మూడుముక్కలాటను మర్చిపోతున్నట్లు విమర్శించారు. అయితే వారి హయాంలో జరిగిన ఘనకార్యాలు, అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడుతుండడంతో ప్రజలు ఛీ కొడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా సమస్య తలెత్తగా, ఆ నెపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టుతుండడం సిగ్గుచేటని నిలదీశారు. అయితే బిజెపి రైతులను తప్పుదారి పట్టిస్తుండగా, మోడీ భయంతో బిఆర్ఎస్ నేతలు వారికి వంత పాడుతున్నట్లు ఎద్దేవా చేశారు. ఏళ్ల తరబడిగా ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియతో బిఆర్ఎస్, బిజెపి పార్టీల పునాదులు కదిలిపోగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ విజయపరంపర కొనసాగించడం ఖాయమని అన్నారు. ముఖ్యంగా పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యతను గుర్తెరగాలనీ వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజయమోహన్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ప్రభాకర్ గుప్తా సీనియర్ నాయకులు రంగారెడ్డి నాచారం టెంపుల్ చైర్మన్ రవీందర్ గుప్తా వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకతీతంగా మానవత్వం చూపిన మైనంపల్లి హనుమంత్ రావు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 మన వార్త** : అల్వాల్ సర్కిల్ లోని కౌకూర్ భారత్ నగర్‌కు చెందిన సందపగా రమేష్,మచ్చ బొల్లారంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీగా సేవలందిస్తున్నారు. ఇటీవల ఆయనకు న్యూరో సంబంధిత సమస్యలు రావడంతో ఈ నెల 7వ తేదీన నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. అయితే ఆర్థిక సమస్యల కారణంగా 12వ తేదీ వరకు పూర్తిగా డిశ్చార్జ్ కావడానికి అవసరమైన నిధులు లభించకపోవడంతో తన ఇద్దరు కుమార్తెలతో ఆసుపత్రిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక సేవకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ మరియు 133 డివిజన్ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ కలిసి మైనంపల్లి హనుమంత్ రావు అన్నగారి దృష్టికి తీసుకెళ్లారు. మానవత్వంతో ముందుకు వచ్చిన అన్నగారు, రమేష్ కుమార్తె కు మస్స ఎం ఎస్ ఎస్ ఓ ట్రస్ట్ ద్వారా 50,000/- సహాయం అందజేశారు. అలాగే నిమ్స్ సూపరింటెండెంట్ సత్యనారాయణ తో ఫోన్ ద్వారా మాట్లాడి తగిన సడలింపులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా,మైనంపల్లి ట్రస్ట్ చైర్మన్ బద్దం మోహన్ రెడ్డి స్వయంగా నిమ్స్ కి వెళ్లి సూపరిండెంట్ తో మాట్లాడారు. ఈ సందర్భంలో కౌకూర్ జనప్రియకు చెందిన పెద్దలు శ్రీనివాస్ రావు,భువన్ జ , కె. మోహంతి,రాజేందర్ శర్మ,పంకజ్ త్రిపాఠి, పాల్గొన్నారు.

## అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ




**గజ్వేల్ ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు మర్యాల రమ శ్రీనివాస్ దంపతుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి మంగళవారం దాతల సహకారంతో హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అల్పాహారం దాతలకు హనుమాన్ స్వామి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో లింగారెడ్డి పల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ తోట శ్రీనివాస్,ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య,గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ,శ్రీహరి, అత్తెల్లి రాజేశం,ప్రసాద్, గందే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## కానాజిగూడ కల్వర్టు (బ్రిడ్జి) పనులు తుది దశలో త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం: మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 మన వార్త** :మల్కాజ్గిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో వెంకటాపురం డివిజన్ పరిధిలో నిర్మాణం జరుగుతున్న కానాజిగూడ కల్వర్టు (బ్రిడ్జి) పనులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.. 2. 3 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న ఈ కల్వర్టు పనులు తుది దశలో ఉన్నాయని, త్వరలోనే ప్రజల వినియోగానికి అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కానాజిగూడ బ్రిడ్జి నిర్మాణానికి నిధులను సమకూర్చుకోవడానికి మేము ఎంతో కృషి చేశాం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేశాం. కొద్ది రోజుల్లోనే ఈ బ్రిడ్జి పనులు పూర్తయ్యి, స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారనున్నాయి" అని పేర్కొన్నారు. పలువురు స్థానిక కాలనీవాసులు, మహిళలు, యువకులు ఈ సందర్శనలో పాల్గొని బ్రిడ్జి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబితా, అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, మోసిన్, శ్రీనివాస్, సురేష్, శరణగిరి, యాదగిరి గౌడ్, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వాసు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్ ఎంక్లేవ్, జిఎన్ఆర్ కాలనీ సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఆగస్టు 26 మన వార్త** : అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ నివాసుల సంఘం స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు లక్ష్మీ నగర్ ఎంక్లేవ్,జిఎన్ఆర్ కాలనీలను సందర్శించారు. ఈ సందర్శనలో లక్ష్మీ నగర్‌లో సీసీ రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలు అలాగే జిఎన్ఆర్ కాలనీలో నీటి లైన్, డ్రైనేజీ అవసరాలు వంటి సమస్యలను కాలనీవాసులు విపులంగా వివరించారు. స్థానికుల వినతిని గమనించిన కార్పొరేటర్ జితేందర్ నాథ్ ప్రజల సమస్యలను పరిష్కరించడం నా ప్రథమ కర్తవ్యం. వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కారాన్ని సాధిస్తాను" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు రవాలి ఏ ఈ, సుజయ్ మేనేజర్, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ఎస్ బి)విఘ్నేష్ మేనేజర్, రమేష్ స్ట్రీట్‌లైట్స్ సూపర్వైజర్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలమ్, లడ్డూ రెడ్డి, వెంకటేష్, దేవా, కొండల్ రెడ్డి, సర్వేశ్ యాదవ్, కాలనీల సంక్షేమ సంఘ అధ్యక్షుడు రాజేందర్ యాదవ్, సభ్యులు పండురంగ రెడ్డి, జీవన్ రెడ్డి, శ్యామ్ రావు, హీరా సింగ్, నర్సింహ, శ్రీనివాస్, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం...




**జిల్లా అదనపు పీడీ సరస్వతి చేగుంట ఆగష్టు 26 (మన వార్త ప్రతినిధి)** కోటి మంది మహిళలను కోటేశ్వరరావు చేయాలని ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అడిషనల్ పిడి సరస్వతి తెలిపారు, చేగుంట మండల కేంద్రంలో స్థానిక ఐకెపి కార్యాలయంలో పది గొడవ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశాన్ని ఏపిఎం దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు పీడీ సరస్వతి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వ లక్ష్యమని, వృద్ధులను దివ్యాంగులను సంఘాలలో చేర్చుకోవాలని ఆమె తెలిపారు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి వచ్చే ఐదు లక్షల రూపాయలు కాకుండా మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ తో లక్ష రూపాయలు వడ్డీ లేని రుణం ఇవ్వడం జరుగుతుందని ఏపీఎం దుర్గాప్రసాద్ తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని మండలానికి మరో 600 ఇల్లు రావడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందివ్వడం జరుగుతుందని ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపుడి సరస్వతి తో పాటు ఎంపీడీవో చిన్నారెడ్డి, ఏపిఎం దుర్గాప్రసాద్, హౌసింగ్ ఏఈ రియాజ్, డి ఎం జి లాలూ నాయక్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, కార్యదర్శి రేణుక, కోశాధికారి స్వప్న, సీసీలు రామస్వామీ, శ్వేత, ఆంజనేయులు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టి బొమ్మ దహన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు



**ఇల్లంతకుంట,ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరుగాయి. సోమవారం, మండల బీజేపీ నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఫోటోను ధ్వంసం చేసిన ఘటనకు ప్రతీకారం స్వరూపంగా,మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేయాలని ప్రయత్నించారు.కానీ పోలీసులు ముందుగానే ఈ నిరసనను అడ్డుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మానకొండూరు నియోజకవర్గ ప్రతినిధి పసుల వెంకటి,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలపోచయ్య,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్,బీసీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్,ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం,మాజీ ఎంపీటీసీ సభ్యులు కరుణాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎలుక అనిల్,కాసుపాక రమేష్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నాగేష్,ముజాఫర్,ఆంజనేయులు,కళ్యాణి తదితరులు ఉన్నారు.

## కానాజీగూడ నాలా ప్రారంభోత్సవంపై బీజేపీ 135వ డివిజన్ నిరసన



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఆగస్టు 26 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గ లోని కానాజీగూడలోని నాలా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ కు బీజేపీ 135వ డివిజన్ కుటుంబ సభ్యులు, అల్వాల్ సర్కిల్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు నిరసన తెలిపారు.ప్రజల పన్నులతో నిర్మితమైన ఈ నాలా ప్రారంభోత్సవానికి ప్రజలచే ఎన్నుకోబడిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఇంకా పనులు పూర్తిగా ముగియక ముందే కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రయత్నించడం సరైంది కాదని వారు అభిప్రాయపడ్డారు. ప్రోటోకాల్‌ను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ప్రారంభోత్సవం నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన బీజేపీ నాయకులుప్రోటోకాల్ ప్రకారం లోకల్ పార్లమెంట్ సభ్యునికి సమాచారం ఇచ్చి, అధికారికంగా జిహెచ్ఎంసి సమన్వయంతోనే ప్రారంభోత్సవం జరగాలి. లేకపోతే ఇలాంటి కార్యక్రమాలు చెల్లవు అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గోగురి శ్రీధర్ రెడ్డి,135వ డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి  అల్వాల్ సర్కిల్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్,శేఖరన్న,మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ మల్లికార్జున గౌడ్,ఓబీసీ మోర్చా సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ పిల్లి సంజయ్ కుమార్,135వ డివిజన్ కాన్సెప్టెడ్ కార్పొరేటర్ శివాభిషేక్,సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మురళి కృష్ణ,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుజాత, కృష్ణవేణి,యువ నాయకులు రాజకుమార్, భరత్, అజయ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ రవికిరణ్,సీనియర్ నాయకులు బన్సల్, శివ నాయుడు, మాణిక్ రెడ్డి, నాగేష్ 134 డివిజన్ కార్యదర్శి అనిల్, గోపి తదితరులు.బీజేపీ నాయకుల సమన్వయంతో ఈ నిరసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## బ్రిడ్జి నిర్మించండి మా ప్రాణాలు కాపాడండి....



**వల్లూరు గ్రామ ప్రజల ఆవేదన నార్సింగ్ ఆగష్టు 26(మన వార్త ప్రతినిధి)** నార్సింగ్ మండలం వల్లూరు గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు బ్రిడ్జిని ఏర్పాటు చేయాలంటూ గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా రాస్తారోకో చేయకుండా వారిని అడ్డుకున్నారు, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపిన అధికారులు ప్రస్తుతం ఆ బ్రిడ్జి రద్దు కావడం జరిగిందని సర్వీస్ రోడ్డు మంజూరు కావడం జరిగిందని అధికారులు సూచించడంతో గ్రామస్తులు విద్యార్థులు ఒక్కసారిగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, సర్వీసులోడు అవసరం లేదని బ్రిడ్జి నిర్మాణం చేపడితేనే ప్రాణాలు పోకుండా ఉంటుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, మంజూరైన బ్రిడ్జ్ ఎందుకు పనులు చేపట్టలేదని, సర్వీస్ రోడు ఏర్పాటు చేస్తే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వల్లూరు గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావులకు ఫోన్ ద్వారా వారు ఈ విషయాన్ని సమాచారం అందించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎంపీ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు,జాతీయ రహదారిపై గ్రామం ఉండడంతో గ్రామానికి రావాలన్న గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలన్న రోడ్డు దాటడం జరుగుతుందని దీంతో తరచూ ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోవడం జరిగిందని వారు వాపోయారు, గ్రామానికి ఎవరైనా బంధువులు రావాలంటే కూడా భయపడుతున్నారని ప్రమాదం జరిగితే గ్రామం పేరు పూర్తిగా పాడవుతుందని నెలలో ఒకటి రెండు రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని వారు తెలిపారు, సర్వీస్ రోడ్డు లేకున్నా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సర్వీసు రోడ్డు ఏర్పాటు చేస్తే గ్రామానికి ఏమీ లాభం లేదని మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని వారు అన్నారు, రోడ్డు ప్రమాదాలు జరిగి తీవ్ర గాయాల పాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని చాలామంది మృతి చెందడం జరిగిందని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా రోడ్డు దాటేందుకు భయపడుతున్నారని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలవలేని పరిస్థితిలో వల్లూరు గ్రామం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, వల్లూరు నుండి చేగుంటకు విద్యార్థులు పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చేవరకు కూడా భయపడుతూ ఉంటున్నామని, వల్లూరు గ్రామానికి చెందిన రైతుల పొలాలకు  కూడా రోడ్డు దాటి ఉండడంతో ప్రతిరోజు పొలాల వద్ద కు వెళ్లి ఇంటికి రావాలన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సబిత రవీందర్, వినోద్ కుమార్, నర్సింలు, వాహేద్, నాగన్న నర్సింలు నాగభూషణం, ప్రవీణ్, రాములు, నరేష్, అనంతం, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడలో జానపద పాట చిత్రీకరణ..



**నిజాంపేట ఆగష్టు 26 (మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో జానపద పాట చిత్రీకరించారు. రచయిత, డైరెక్టర్ నాగం పరశురాం మాట్లాడుతూ.నేటి కాలంలో భార్యాభర్తలు వారి మధ్య ప్రేమానురాగాలను ఈ పాట రూపంలో చిత్రీకరించడం జరిగిందన్నారు. టెక్నాలజీ పెరిగిన కొలది ప్రేమలు తగ్గిపోతున్నాయని భర్త అవిటివాడు అయితే భార్యాపడే ఆవేదన ఈ పాటలో చిత్రీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రొడ్యూసర్ సౌజన్య, కెమెరామెన్ శివ వెలుపుల, హీరోయిన్ లాస్య, హీరో సురేష్ బాబు ఉన్నారు.

## కృష్ణనగర్ గంగపుత్ర సంగం వద్ద డ్రైనేజీ సమస్యలపై చర్యలు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,ఆగస్టు 26 మన వార్త :**మల్కాజ్గిరి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కృష్ణనగర్ లోని గంగపుత్ర సంగం వద్ద హైడ్రా టీం పర్యటించింది.డ్రైనేజీ లో పేరుకుపోయిన సిల్ట్, వ్యర్థాలు మరియు ఇతర సమస్యలను పరిశీలించి తక్షణమే శుభ్రపరిచే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బంది డ్రైనేజీలోని సిల్ట్, చెత్తను తొలగించి కాలువలను శుభ్రం చేశారు. స్థానికుల తరపున సమస్యలు వివరించబడగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్, జావిద్, శోభన్,రాచకొండ వెంకటేష్, మహేష్ చెలిమెల,స్థానికులు డ్రైనేజీ శుభ్రపరిచే పనులు వేగంగా జరగడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.


## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరికి బాధ్యత...



**-నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు పూర్ణచంద్రరావు....**


**నార్సింగ్ ఆగస్టు 26 (మన వార్తా ప్రతినిధి)** నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పూర్ణచంద్రరావు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోరుతూ ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయన్నారు. రసాయన పదార్థాలతో తయారు చేసిన గణపతులను వాడకూడదని దీంతో చెరువులో నిమజ్జనం చేస్తే నీరు పూర్తిగా కలిసిదమై చెరువులో ఉన్న చేపలతో పాటు పశువులు కూడా నీరు సేవిస్తే మృతి చెందే అవకాశం ఉంటుందని ఎవరైనా మనుషులు ఆ నీటిలో స్నానం చేస్తే చర్మ సంబంధిత వ్యాధులు రావడం జరుగుతుందని ఆయన తెలిపారు, సందర్భంగా విగ్రహాలను చక్కగా తయారుచేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొని పర్యావరణ రక్షణ కోసం ప్రతి  ఒక్కరు పాటు పడదామని ప్రతిజ్ఞ చేశారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి...



**జమ్మికుంట, ఆగస్టు 26( మన వార్త ప్రతినిధి):** గణపతి నవరాత్రుల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ సూచించారు.జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ జమ్మికుంట మండల తహసిల్దార్ మరియు పట్టణ మున్సిపాలిటీ సిబ్బంది మరియు విద్యుత్ అధికారులతో పోలిస్ స్టేషన్లో మంగళవారం సమావేశం నిర్వహించారు. బుధవారం నుండి జరగబోతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సూచనలను గురించి మాట్లాడారు. గణేష్ మండపాల వద్ద వైరింగ్ ను లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్ ద్వారానే చేయించాలని వైరింగ్ లో ఎక్కడ జాయింట్స్ లేకుండా చూసుకోవాలని విద్యుత్ వైర్లను ఇనుప పైపులకు తగిలించకూడదని అలాగే  వర్షాకాలం కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వైర్లను నేలమీద పడవేయకుండ  తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయకుల ప్రతిష్ట మరియు నిమర్జనం సమయాలలో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా డిజే లు పెట్టవద్దని చెప్పారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంతోషంగా జరుపుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురి కావద్దు...



**-భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రోజు ఆయన భువనగిరి పట్టణంలోని రాంనగర్ ఏరియాలో అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భిణీ శరణ్యతో మాట్లాడారు. సమయానికి భోజనం చేయాలని , ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కావద్దద్దని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ‘‘పోషకాహారం కిట్ ‘‘ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి , ఏఎన్ఎమ్ ప్రేమలత , ఆశావర్కర్ ఇందిరా , అంగన్వాడీ టీచర్ సరోజ , రాంనగర్ కు చెందిన గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# బయటి ఫుడ్ కు భరోసా ఏదీ..



**–యాదాద్రి భువనగిరి జిల్లా ప్రత్యేక కథనం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా పర్యాటక ప్రదేశాలకు పెట్టింది పేరు. జిల్లాలో యాదగిరిగుట్ట , భువనగిరి కోట , స్వర్ణగిరి , కొలనుపాక , వేముల కొండ , రాచకొండ గుట్టలు , పోచంపల్లి మొదలగు ప్రాంతాలను నిత్యం వేలాది మంది ప్రజలు , పర్యాటకులు పర్యటించి వెళుతుంటారు. ఇంటి నుంచి బయటకు వచ్చినప్పుడు సహజంగానే బయట ఆహార పదార్థాలను భుజించడానికి ఎక్కువ మంది ఇష్టపడుతుంటారు. అందుకు హెూటళ్ళు , రెస్టారెంట్ , ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల కు వెళుతుంటారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న హెూటళ్ళు , బేకరీలు , ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు , రెస్టారెంట్ లలో నాణ్యమైన ఆహారాన్ని వినియో గదారులకు అందిస్తున్నారా..? అనేది జవాబు దొరకని ప్రశ్నే. జిల్లాలో చాలా హెూటల్లో పరిశుభ్రత లోపించడం , క్వాలిటీ లేని ఆహారాన్ని అందిస్తున్నారని కిచెన్లు అపరిశుభ్రంగాఉంటున్నాయని , చాలా రోజుల పాటు ఫ్రిడ్జ్ లో నిల్వ ఉన్న ఆహారాన్ని వేడి చేసి ఇస్తున్నారని , అప్పుడపుడు పలు హెూటల్లో తినే ఆహార పదార్థాల్లో పురుగులు వస్తుంటాయనేది నగ్న సత్యం. జిల్లాలో చాలా మంది హెూటల్ , బేకరీ , రెస్టారెంట్ , ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్తీని నిరోధించడం కోసం , ప్రజల ఆరోగ్యం కాపాడడం కోసం , రాష్ట్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారుల పోస్టులు భర్తీ చేయడానికి గత సంవత్సరం డిసెంబర్ లో (టి జి పి ఎస్ సి) ద్వారా భర్తీ చేయడానికి ఫుడ్ ఇన్స్పెక్టర్ లను ఎంపిక చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 22 మంది ఫుడ్ ఇన్స్పెక్టర్ లను ఎంపిక చేసి , వారికి గత మే నెలలో 45 రోజుల పాటు వృత్తి నైపుణ్యం పై శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. కానీ ఇంత వరకు వారికి భాధ్యతలు అప్పగించక పోవడంతో చిరు వ్యాపారులు ఆడిందే ఆట.. పాడిందే పాట..గా మారుతుంది. జిల్లాలో కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారిజిల్లాలో విరివిగా తనిఖీలు చేయాల్సిన యాదాద్రి భువనగిరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కార్యాలయానికి రారని , పిర్యాదుల కోసం , బాధితులు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తరని ఆరోపణలు ఉన్నాయి. అలాగే జిల్లాలోని పలు హెూటల్ , రెస్టారెంట్ , బేకరీ , ఫాస్ట్ ఫుడ్ వ్యాపారుల నుంచి నెల నెలా మామూళ్లు..? మాత్రం క్రమం తప్పకుండా వసూలు చేయడంతో పాటు స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ లకు ప్రభుత్వ పరంగా ఇవ్వవలసిన లైసెన్సు సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ , ఎఫ్ ఎస్ ఐ ఏ సర్టిఫికెట్ ల కోసం డబ్బులు తీసుకుని , సర్టిఫికెట్ లు ఇవ్వడం లేదని పలువురు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి అనుమతులు లేకుండానే అనేక మంది వ్యాపారులు తమ తమ వ్యాపారాలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులను వెంటనే నియమించాలి.ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సరిపడా ఫుడ్ సేఫ్టీ అధికారులు లేరని , ప్రభుత్వం వెంటనే ప్రతి జిల్లాకు ఒక ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమించాలని వినియోగదారుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారి జిల్లాలో విస్తృతంగా పర్యటించి కల్తీ పదార్థాలపై అవగాహన కల్పించాలని వారు కోరారు. కల్తీ పదార్థాల ద్వారా కలిగే నష్టాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటారని వారు అన్నారు. కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు కలుగుతాయని , వినియోగదారులు నిత్యం చైతన్యవంతంగా ఉంటేనే అభివృద్ధి చెందుతామని అన్నారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం..



**జమ్మికుంట, ఆగస్టు 26( మన వార్త ప్రతినిధి):** మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని మున్సిపలిటి జీ మేనేజర్ రాజిరెడ్డి అన్నారు.వినాయక చవితి సందర్భంగా మున్సిపాలిటీ అధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో మట్టి తో చేసిన గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకొనే ఆహారం తో మనిషిలోకి విష రసాయానాలు చేరుతున్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ఫ్యారిస్ తో తయారు చేసే విగ్రహలు నీటిలో కరగడానికి సంవత్సరాలు పడుతుందని అన్నారు. మట్టి తో తయారు చేసే విగ్రహాలు నీటిలో త్వరగా కరుగుతాయన్నారు.మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని చెప్పారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్,సీనియర్ అసిస్టెంట్ భాస్కర్,ఈఈ శ్రీకాంత్, వాణి,వార్డు అధికారులు, అర్పిలు,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు ఉన్నా చెరువు నింపడానికి వీలు లేకుండా పోయింది రైతులు



**గంభీరావుపేట ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి..**
నీళ్లు ఉన్నా చెరువులోనికి నింపడానికి వీలు లేకుండా పోయింది.. వివరాల్లోకెళ్తే గంభరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ చింతలచెరువు పూర్తిస్థాయి నీటిమట్టం నిండి మత్తడ దూకుతుంది, దాని నుండి నీరు వృధాగా పోకుండా ఆలుమగల చెరువు నింపడానికి వీలుంటుంది, కానీ మధ్యలో నుండి పైప్ లైన్ వేయడం వల్ల, చెరువు లోనికి నీరు వెళ్లకుండా పోతుందని ఆలుమగలు చెరువు కింద ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అధికారులకు చాలాసార్లు విన్నపించిన పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా దాన్ని పర్యవేక్షించి ఆలుమగలు చెరువు నింపాలని రైతులు కోరుకుంటున్నారు. దీనివల్ల దాదాపు 800 ఎకరాలు పంట పొలాలకు నీరు అందుతుందని దీనివల్ల ఖరీఫ్ రబీ రెండు పంటలు పండుతాయి అని రైతులుమారావేణి మహేష్ 'కోటయ్యగారి కృష్ణ. సత్యం రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. రాజాం పర్షురామ్.పోషిరెడ్డీ. సురేందర్ రెడ్డీ. పిల్లి మల్లయ్య. కోరారు.

## మచ్చ చంద్రమౌళి గౌడ్ కి నివాళులర్పించిన ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం చికటిమామిడి గ్రామంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ స్వర్గీయ మచ్చ చంద్రమౌళి గౌడ్ 56 వ జయంతి సందర్భంగా మంగళవారం రోజు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య చీకటి మామిడి చౌరస్తాలో గల మచ్చ చంద్రమౌళి గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన స్మృతి వనం చిత్రపటం వద్ద పువ్వులను సమర్పించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి గౌడ్ అప్పుడు చేసిన రాజకీయ సేవలను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు భరోసా కార్యక్రమంలో గర్భిణీ స్త్రీకి న్యూట్రిషన్ కిట్‌ను అందజేత...



**–హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రెడ్డినాయక్ తండా గ్రామంలో "అమ్మకి భరోసా" కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. మంగళవారం రోజు రెడ్డినాయక్ తండాలోని మొదటి ప్రసవానికి సిద్దంగా ఉన్న పల్లవి భర్త సంతోష్ అనే గర్భిణీ స్త్రీ ఇంటి కలెక్టర్ సందర్శించి , గర్భిణీ స్త్రీ ఐన పల్లవితో ఆప్యాయంగా మాట్లాడి , వారి బాగోగులు , ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. సమయానికి భోజనం చేస్తున్నావా..? మందులు వేసుకుంటున్నావా..? అంటూ ఆప్యాయంగా అడిగి తెలుసు కున్నారు. గర్భధారణ సమయంలో శ్రద్ధ తీసుకోవాలని , సమయానికి ఆహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా పుడతాడని తెలిపారు. వారి కుటుంబ పరిస్థితులని అడిగి తెలుసు కున్నారు. ఈ సమయంలో మానసిక ఒత్తిడులు గురికాకుండా ఉండాలని సూచించారు. కుటుంబానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు న్యూట్రిషన్ కిట్‌ను వారికీ అందజేశారు. అనంతరం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకోవడం మంచిదని పూర్తి అనవసర ఖర్చులు లేకుండా ప్రసవం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సమయంలో తల్లి, బిడ్డకు అవసరమైన మందులు, టీకాలు ఉచితంగా అందించబడతాయని తెలిపారు. ప్రసవించిన తర్వాత 102 వాహన సేవ ద్వారా తల్లిని బిడ్డతో కలిపి ఇంటి వద్ద దింపే సదుపాయం కూడా ఉందని వివరించారు. పల్లవి గారికి రక్తశాతం తక్కువగా ఉనందున హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు తీసుకోవలసిన ఆహార పదార్థాలపై కూడా కలెక్టర్ గర్భిణి స్త్రీ కి అవగాహన కల్పించారు. మెంతికూర, తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలను పప్పుతో కలిపి వారానికి కనీసం రెండు సార్లు తినాలని చెప్పారు. అలాగే గ్లాస్ పాలు, కొబ్బరి ముక్కలు (ఎండినవి లేదా తాజా), పల్లీలు బెల్లంతో కలిపి, ఖర్జూరాలు, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు ఐరన్ ట్యాబ్లెట్స్ లేదా ఇంజక్షన్ రూపంలో తీసుకోవడం మంచిదని సూచించారు. ఈ రకమైన ఆహారం ద్వారా గర్భిణిలు శారీరకంగా, మానసికంగా బిడ్డ ఎదుగుదల ఉంటుంది. అలాగే కాన్పు అయిన తర్వాత ఒక గంటలోపు ముర్రు పాలను తప్పకుండా ఇవ్వాలనే అంశంపై కూడా గర్భిణికి అవగాహన కల్పించారు. ప్రతి నెలలో ఒక రోజు "అమ్మకు భరోసా" కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకి సూచించారు. తద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడంతో పాటు తల్లి,బిడ్డల ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ చూపాలన్నారు. అదేవిదంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తరచూ గర్భిణీ స్త్రీల ఇండ్లను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికీ తగిన సలహాలు మరియు సూచనలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు అందజేసిన చేసిన జిల్లా కలెక్టర్...



**–ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సులభతరం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
అర్హులైన వారికి పింఛన్ల పంపిణీ మరింత మెరుగ్గా జరిగేందుకు జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు , ఫింగర్ ప్రింట్ డివైస్లు ఇతర సాంకేతిక పరికరాలు కిట్లను మంగళవారం కలెక్టరేట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 229 సెట్లు మంజూరయ్యాయని ,ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సులువుగా జరుగుతుందన్నారు. లేదంటే మంత్ర డివైస్ ద్వారా గాని , ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా గాని ఫించను పంపిణీ చేయవచ్చన్నారు. అతి తక్కువ సమయంలో ఈ పరికరాలతో ఎక్కువ మందికి పింఛన్లు పంపించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి , పెన్షన్ ఏపీఓ శ్రీనివాస్ , బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి...



**–లబ్ధి దారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని , ఇప్పటి వరకు ఎంత మేర నిర్మాణ పనులు జరిగాయని , నిర్మాణపు పనులు జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో మొత్త 15 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని కూడా లెంటల్ వరకు పనులు జరుగుతున్నాయని వివరించారు.ఇప్పటి వరకు 15 ఇండ్లకు సంబంధిచి వారి అందరికీ అకౌంట్లోకి డబ్బులు వచ్చాయ అని తెలిపారు. లబ్ధిదారులు అందరూ కూడా ఇండ్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. డబ్బులు మీ ఖాతాల్లో ప్రతి సోమవారం జమ అవుతాయ అని తెలిపారు. గ్రామంలో ఎవరు అయినా ఇందిరమ్మ ఇండ్ల ఇప్పిస్తాం వెంటనే డబ్బులు వేయిస్తాం అని డబ్బులు అడిగితే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలి అన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామలలో పాశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలి...




**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని , సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఇటీవల కురిసిన వర్షాలకి గ్రామంలో ఎక్కడ కూడా చెత్త , గుంతల్లో నిలిచిన నీరు ఉంటే వెంటనే శుభ్రం చేయాలన్నారు. గ్రామంలో రోజు ఫాగింగ్ చేస్తున్నారా చేయకుంటే వెంకటేష్ చేయాలన్నారు. వర్షపు నీరు నిలిచిన చోట దోమలు వ్యాప్తి చెందకుండా ఉండటానికి ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఆయిల్ బాల్స్ వేస్తున్నారా..లేదా అని పంచాయతీ సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మెడికల్ క్యాంపులు నిర్వహించారా , ఎవరికి అయినా డెంగ్యూ , మలేరియా లాంటి వ్యాధులు వచ్చినట్లయితే వారిని వెంటనే జిల్లా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించాలి అని చెప్పారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి



**గంభీరావుపేట ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి..** గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, డి జే లు, మరియు విద్యుత్, వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాల గురించి, సమావేశం నిర్వహించారు, మరీ ముఖ్యంగా పూర్తి అనుమతితోని గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, పంచాయతీరాజ్ రెవెన్యూ పోలీస్ ఇతర శాఖలతో మండల పరిషత్తులు సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, ఎమ్మార్వో, మారుతి రెడ్డి, ఎస్సై అనిల్ కుమార్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# కోరపల్లిలో ఆరోగ్య శిబిరం..




**జమ్మికుంట, ఆగస్టు 26( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మంగళవారం ప్రభుత్వ వైద్యాధికారులు వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం కొరపల్లి గ్రామం ఎస్సి కాలనిలో డాక్టర్ హిమబిందు మరియు ఏఎన్ఎం రజిత ఆధ్వర్యంలో కాలని వాసులకు మరియు వృద్దులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.పలువురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇచ్చారు. అనంతరం సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే, మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. దోమల నివారణ, అవి కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు, ఏ ఎన్ ఎం రజిత, ఆశవార్కర్స్ పి ఇందిరా, కళ్లేపల్లి సంధ్య, రాజేశ్వరి, అరుణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం...



**-డిఈ ప్రశాంత్ కుమార్ కు తీవ్ర గాయాలు...**
**-పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు....**
**గజ్వేల్ ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి** నర్మెట్ట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించేందుకు వెళ్తున్న సంబంధిత డిఈ ప్రశాంత్ కుమార్ కు గజ్వేల్ మండలం రిమ్మనగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయనను గజ్వేల్ జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తుండగా, అదే రోడ్డు వెంట వెళ్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమాచారం అందింది. ఈ మేరకు ఆయన గజ్వేల్ చేరుకొని ప్రశాంత్ కుమార్ ను పరామర్శించారు. అయితే రోడ్డు ప్రమాదంలో చేయి విరిగిందని ఆసుపత్రి సూపరి డెంట్ అన్నపూర్ణ స్పష్టం చేశారు. దీంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం ప్రశాంత్ కుమార్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ కు సొంత వాహనంలో పంపించారు. అలాగే గాయాల బారిన పడిన ఆయిల్ ఫామ్ అధికారులు శ్రీనివాస్, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి తదితరులకు ప్రాథమిక చికిత్సలు నిర్వహించి గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు డిసిసి అధ్యక్షులు కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, నేతలు మొనగారి రాజు, రాములు గౌడ్, రేగొండ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, శివారెడ్డి, అజ్గర్, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి తదితరులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంట ఉన్నారు.

## "అభయ హస్తం మిత్రబృందం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణ



**మట్టి గణపతి శ్రేష్ఠం - నంగునూరి సత్యనారాయణ**
**గజ్వేల్ ఆగస్టు 26 మన వార్త ప్రతినిధి** మట్టి గణపతి విగ్రహాలు శ్రేష్ఠం అని గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ అన్నారు, మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో అభయ హస్తం మిత్రబృందం గౌరవ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాలు, పూజా సామాగ్రి అన్ని కలిపి ఒక జ్యూట్ బ్యాగులో ప్రజలకు అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని మట్టి గణపతి విగ్రహాల వల్ల పర్యావరణానికి మేలు కలుగుతుందని అభయహస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత మట్టి గణపతి విగ్రహాలను అందజేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ అభయ హస్తం మిత్రబృందం అధ్యక్షుడు రావి కంటి చంద్రశేఖర్, కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, నంగునూరి విజయ్, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## 685 బ్లీచింగ్ పౌడర్ 685 సున్నం బస్తాలను బహూకరించిన దీవిస్ లేబరేటరీస్ కంపనీ...




**-గ్రామలలో పారిశుద్ధ్యం పనులకు దీవిస్ సంస్థ కృషి మరువలేనిది...**
**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దీవిస్ లెబోరేటరిస్ లిమిటెడ్ వారు రూ. 4,65,000/- విలువగల 685 బ్లీచింగ్ పౌడర్ , 685 సున్నం బస్తాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుకు అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం పనులకు గాను దివిస్ సంస్థ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలోని మురికి కాలువలో నీరు నిల్వ ఉండే ప్రదేశాల బ్లీచింగ్ చల్లడం వలన దోమలను అరికట్టవచ్చు. గ్రామ పంచాయతీ అధికారులందరూ ప్రతి గ్రామపంచాయతీలో బ్లీచింగ్ బ్యాగులును తీసుకొని సద్విని యోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఇంచార్జి విష్ణువర్ధన్ , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్ ప్రసాద్ , డిపిఎల్ఓ శ్రీకాంత్ రెడ్డి , దివిస్ ప్రతినిధి లైజన్ ఆఫీసర్ బి. కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## 163 వ నేషనల్ హైవే పై ఇసుక డంపింగ్ లోడింగ్ లారీల పార్కింగ్



**-163 జాతీయ రహదారినీ పార్కింగ్ ప్లేస్ గా మార్చిన కంట,క్వారీ నిర్వాహకులు..**
**-ఛత్తీస్గడ్ రాష్ట్రం నుండి లోడింగ్తో వచ్చిన 50 లారీలు బారులు..**
**-ఎన్ఎచ్ ధ్వంసం,వాహనదారులకు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు...**
**వాజేడు ఆగస్టు 26 మనవార్త** టేకులగూడెం ఇసుక క్వారీ నిర్వాహకులు స్టాక్ యార్డ్ లో లోనకు ఉన్న ఇసుకను మిషన్లతో 163 వ జాతీయ రహదారిపై డంపింగ్ చేసి హైవే పైనే లారీలను నిలుపుదల చేసి లారీలలో దర్జాగా లోడింగ్ చేస్తున్నారు.టేకులగూడెం క్వారీ ఇసుకను టీజీఎండిసి ఆన్లైన్ లో బుకింగ్ పెట్టకున్న లోడింగ్ చేయడంపై లోకల్ ఉన్న యువకులు ఏ ఏవిధంగా లోడింగ్ చేస్తున్నారు,అక్రమంగా ఏమైన లోడింగ్ చేస్తున్నారా అని చర్చించుకుంటున్నారు.ఛత్తీస్గడ్ రాష్ట్రంలో లోడింగ్ అయిన ఇసుక లారీలు టేకులగూడెం క్వారీలో ఏర్పాటు చేసిన కంట పెట్టుకోవడానికి వచ్చిన లారీలను కంట నిర్వాహకులు 163 వ జాతీయ రహదారిపై నిలుపుదల చేసి కంట పెడుతున్నారు.టేకులగూడెం క్వారీ వద్ద 163 వ జాతీయ రహదారి ధ్వసం అవుతున్నది.బారులుగా లారీలు ఉండడంతో తెలంగాణ, ఛత్తిస్గడ్ రాకపోకలు చేస్తున్న భారీవాహనాలకు,ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎన్ఎచ్ అధికారులు,పట్టించుకపోవడంతో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఛత్తిస్గాడ్ నుండి వాజేడు,తెలంగాణ రాష్ట్రనికి వెళ్ళివస్తున్న వాహనాదారులు, ప్రయాణికులు టేకులగూడెం ఇసుక క్వారీలో 163 వ నేషనల్ హైవే పైన ఇసుకను డంపింగ్ చేయకుండా,లోడింగ్ చేయకుండా,లారీలను జాతీయ రహదారిపై నిలుపుదల చేయకుండా జాతీయ రహదారి అధికారులు,ఎన్ఎచ్ ఇంజనీర్లు,టిజీఎండిసి పిఓ చర్యలు తీసుకొవలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మల్కాజ్గిరి నియోజకవర్గంలో మట్టి గణపతుల కొరత భక్తులు ఆందోళన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 మన వార్త :** మల్కాజ్గిరి నియోజకవర్గం, అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో వినాయక చవితి వేడుకలు సమీపిస్తుండగా, మట్టి గణపతుల విగ్రహాల కొరత తీవ్రంగా కనిపిస్తోంది.ప్రతి ఏటా కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి అధికారులు సమన్వయంతో మట్టి గణపతులను పంపిణీ చేస్తుండగా, ఈసారి తగినంత విగ్రహాలు అందుబాటులో లేకపోవడం వల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పర్యావరణ హితమైన మట్టి గణపతులు లేకపోవడంతో అనేక కుటుంబాలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నాయి. చెరువులు, కుంటల్లో కాలుష్యం పెరగకుండా ప్రభుత్వం, పర్యావరణ సంస్థలు మట్టి గణపతులను వినియోగించమని ప్రతి సంవత్సరం పిలుపునిస్తూనే ఉన్నా, మార్కెట్లో సరిపడా విగ్రహాలు లభించకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రజల డిమాండ్ జిహెచ్ఎంసి అధికారులు,సంబంధిత విభాగాలు ముందుకు వచ్చి సరఫరా చర్యలు చేపట్టాలి.మట్టి గణపతులు సకాలంలో అందుబాటులోకి రావాలి.భవిష్యత్తులో ఇలాంటి కొరతలు రాకుండా ముందుగానే చర్యలుహొతీసుకోవాలి.

## కొండపోచమ్మ తల్లి ఆలయ ఆవరణలో వాటర్ ప్లాంట్ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
సిద్ధిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని శ్రీ కొండపోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో మంగళవారం రోజు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆలయ అధికారులు , నాయకులతో కలసి ప్రారంభించారు. ముందుగా కొండపోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో ప్రభుత్వ విప్ కు ప్రత్యేక ఆశీర్వచనంను అంద జేయగా , ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాన్ని అంద జేసారు. అనంతరం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ని ప్రారంభించి వచ్చిన భక్తులకు మంచి నీటిని అందజేశారు.

## మచ్చబొల్లారంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 26 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గం 133 డివిజన్ మచ్చ బొల్లారంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితంగా మట్టి గణపతులను ఉపయోగించాలని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ సూచిస్తున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. చెరువులు, కుంటలు కాలుష్యం చెందకుండా ఉండేందుకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులు మట్టి గణపతులను వినియోగించాలన్న సందేశంతో ఈ పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభిలషించారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి



**-ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష....**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 26 ( మన వార్త ప్రతినిధి )** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్, వారు ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15వ తేదీ లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యులు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తిలో వెనుకబడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు. దీంతో మిగతా ప్రక్రియ వేగంగా పూర్తి అవుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా చీరలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిరంతరం ప్రభుత్వ ఆర్డర్లు అందించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలోని యంత్రాలను ఆధునీకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. దీంతో మార్కెట్ తో పోటీ పడే అవకాశం ఉంటుందని, మరిన్ని ఆర్డర్లు వస్తాయని తెలిపారు వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆలోచన చేయాలని సూచించారు. వస్త్ర పరిశ్రమ ఆర్డర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, జీఎస్టీ తదితర సమస్యలను పరిశ్రమ బాధ్యులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ఆట సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కో సీజీఎం ఎన్ వీ రావు, ఏడీ రాఘవరావు, అధికారులు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దహనం..



**జమ్మికుంట, ఆగస్టు 26( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో గాంధీ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దహనం చేసి, నిరసన తెలిపారు, టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వ్యాఖ్యలకు నిరసనగా పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు ఆద్వర్యంలో పార్టి శ్రేణులు మహేష్ గౌడ్ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్లో జనహిత పాదయాత్రలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని దొంగ ఓట్లతో గెలిచారని అనడం తన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి దొంగ ఓట్ల ద్వారానే వచ్చిందో మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కరీంనగర్ ప్రజలకు అలాగే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కైలాసకొటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేందర్, గట్టు రాకేశ్, ఆకుల పోచయ్య, శంకర్, సిరియాల విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...




**ఇల్లంతకుంట ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి):** మట్టి గణపతి లను పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దామంటూ వాణీనికేతన్ హైస్కూల్ విద్యార్థులు మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన మట్టి గణపతి విగ్రహాలను బస్టాండ్ ప్రాంతంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలను వినియోగించడం శ్రేయస్కరం కాదన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసిన చెరువులోని నీటిని తాగడం వల్ల పశుపక్షాదులు అనారోగ్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, శోభ, కళ్యాణి, సునంద, మహాలక్ష్మి, రేణుక, సునీత, రేఖ, లావణ్య, సుమంగళి, జలజ, మౌనిక, రేణుక, శాంత, పద్మ, స్వాతి, షమీమాలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీ సీట్లు-విద్యార్థులకు అవకాశం



-ప్రిన్సిపాల్ జి. గంగాధర్..

**ఇల్లంతకుంట, ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అవకాశాలు లభిస్తున్నాయి అని ప్రిన్సిపాల్ జి. గంగాధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ సీట్ల వివరాలు: 6వ తరగతి: 9 సీట్లు, 8వ తరగతి: 6 సీట్లు, 9వ తరగతి: 2 సీట్లు 10వ తరగతి: 5 సీట్లు, ఎంపీసీ (మొదటి సంవత్సరం): 11 సీట్లు, బైపిసి (మొదటి సంవత్సరం): 10 సీట్లు, సీఈసీ (మొదటి సంవత్సరం): 3 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆగస్టు 29వ తేదీకి పాఠశాల కార్యాలయంలో సంప్రదించవలసిందని ప్రిన్సిపాల్ సూచించారు.

## టైగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపయ్యల పంపిణీ...




**-హాజరైన బీబీనగర్ ఎమ్మార్వో ఉప ఎమ్మార్వో...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** టైగర్ చారిటబుల్ ట్రస్ట్ , సోషల్ వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పంజాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రజలకు సంబంధించిన సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని , అందులో భాగంగానే నేడు మట్టి గణపయ్య ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీబీనగర్ తాసిల్దార్ , ఉప తాసిల్దార్ , మాజీ సర్పంచ్ మల్ల భాగ్యలక్ష్మి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పంజాల సురేష్ గౌడ్ వచ్చిన ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించగా..సురేష్ గౌడ్ చేస్తున్న సేవలకు వారు హర్షం వ్యక్తం చేశారు. కెమికల్ గణపతులు వద్దు..మట్టి గణపతులే ముద్దు అని పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజించాలని వీటి ద్వారా గాలి నీరు కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి , పంజాల వెంకటేష్ గౌడ్ , టైగర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పంజాల సదానంద గౌడ్ , సామా మల్లారెడ్డి , నేదునూరి ముఖేష్ , మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్ , టంటం రఘు , సామల వేణు , రొడ్డ శ్రీనివాస్ , తుమ్మల నరసింహారెడ్డి , పొట్ట నవీన్ , చంద్రగిరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -26 ( మన వార్త ప్రతినిధి )** దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



**వేములవాడ ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి)** విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి గౌరిశెట్టి శ్రీనివాస్, మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ చీకోటి సంతోష్ ఆధ్వర్యంలో 85 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది ప్రతి ఇంటిలో మట్టి గణపతి లోని పూజించాలని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని మరియు కాలుష్య రహిత సమాజం నిందామని పంపిణీ కార్యక్రమం సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ పంపిణీ కార్యక్రమంలో నాంపల్లి నర్సయ్య ఆడెపు శ్రీనివాస్, దేశీ గో సంరక్షణ సమితి వేములవాడ మండల ప్రముఖ్ రేగూరి లక్ష్మణ్‌సహా ప్రముఖ్ మహేష్ కావల్ల ముత్యం కృష్ణ ప్రసాద్ గుప్తా మరియు అనేకమంది ఆ భక్తులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## మదర్ థెరీసా జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ఆగస్టు 26(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మదర్ థెరీసా జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదర్ తెరిసా తన జీవితాన్ని సేవకే అంకితం చేసిన మహానీయురాలు. పేదలు, నిరుపేదలు, అనాథలు, రోగులు ఎవరికైనా తల్లిలా తోడుగా నిలిచి, మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. ఇలాంటి మహనీయుల ఆలోచనలు మనందరికీ ప్రేరణగా నిలవాలి. సేవా మార్గంలో మదర్ తెరిసా చూపిన దారిలో నడుస్తూ సమాజానికి అండగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓజీతో లెక్కలు సరిచేయనున్న పవన్



ఒకప్పుడు వసూళ్ల పరంగా రికార్డులు నెలకొల్పుతూ.. ఇండస్ట్రీ హిట్లు కొడుతూ టాలీవుడ్ టాప్ స్టార్లలో ఒకడిగా ఉండేవాడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఖుషి, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది లాంటి చిత్రాలు సాధించిన వసూళ్లు చూసి ఆయా సందర్భాల్లో అందరూ ఆశ్చర్యపోయారు. బాహుబలి కంటే ముందు ఇండస్ట్రీ రికార్డ్ పవన్ పేరిటే ఉంది. ఐతే రాజకీయాల్లో బిజీ అయ్యాక పవన్‌కు సినిమాల మీద ఫోకస్ తగ్గిపోయింది. సరైన కాంబినేషన్లు కుదరలేదు. ఎక్కువగా రీమేక్‌లు చేశాడు. దీంతో ఆయన సినిమాల బిజినెస్, వసూళ్ల స్థాయి పడిపోయింది. అదే సమయంలో వేరే స్టార్లు ముందుకు దూసుకెళ్లిపోయారు. వంద కోట్ల షేర్ అన్నది చాలామందికి కేక్ వాక్ అయిపోయింది. కానీ పవన్ మాత్రం ఇంకా ఆ ఘనతను అందుకోలేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత దశాబ్ద కాలంలో ఆయన చేసిన స్ట్రెయిట్ మూవీస్ అజ్ఞాతవాసి, హరిహర వీరమల్లు డిజాస్టర్లు కాగా.. రీమేక్ మూవీస్ ఒక స్థాయికి మించి ఆడలేకపోయాయి. దీంతో వంద కోట్ల షేర్ అన్నది పవన్‌కు ఇప్పటికీ కలగానే ఉంది. కానీ ఈ కలెక్షన్ల రికార్డులు ఎప్పుడూ ఆయన దృష్టిలో ఉండలేదు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీని నడపడానికి మాత్రమే సినిమాలు చేస్తున్నానని ఆయన చెప్పిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఐతే పవన్ కొత్త సినిమా 'ఓజీ'కి ఉన్న అనూహ్యమైన హైప్ దృష్ట్యా వంద కోట్ల షేర్ అన్నది లాంఛనమే అనడంలో సందేహం లేదు. టాక్ ఎలా ఉన్నా ఈ సినిమా వంద కోట్ల షేర్ సాధించడానికి అడ్డంకులేమీ లేనట్లే. ఐతే పవన్ ఆ ఘనతను సాధిస్తే సరిపోదు. దానికి రెట్టింపు వసూళ్లు రాబడితేనే 'ఓజీ'ని సక్సెస్ ఫుల్ సినిమాగా నిలబెట్టగలడు. ఎందుకంటే ఈ సినిమాకు బిజినెస్ ఆ రేంజిలో జరిగింది. ఓజీ నైజాం హక్కులు మాత్రమే రూ. 60 కోట్లు పలకడం విశేషం. ఆంధ్రా రైట్స్ రూ. 75 కోట్లు, రాయలసీమయ హక్కులు రూ. 25 కోట్ల దాకా పలికినట్లు సమాచారం. ఓవర్సీస్ రైట్స్ అన్నీ కలిపితే మొత్తం బిజినెస్ లెక్క రూ. 200 కోట్లకు చేరుతోంది. అంటే ఆ మేరకు 'ఓజీ' షేర్ రాబట్టాల్సి ఉంది.

# శ్రీలీల హిందీ డెబ్యూ ఎవరితో



తెలుగులో టాప్ మోస్ట్ డిమాండ్ ఎంజాయ్ చేస్తున్న శ్రీలీల త్వరలో పరాశక్తితో తమిళంలో అడుగు పెట్టనుంది. కన్నడలో జూనియర్ ద్వారా ఆ లాంఛనం అయిపోవడంతో నెక్స్ట్ టార్గెట్ హిందీ కానుంది. తను అక్కడ రెండు సినిమాలు చేసింది. వాటిలో మొదటిది ఇబ్రహీం అలీ ఖాన్ సరసన చేసిన డైలర్. అయితే షూటింగ్ ఏ దశలో ఉందనేది ఇప్పటిదాకా ఎలాంటి అప్డేట్ లేదు. స్త్రీ లాంటి బ్లాక్ బస్టర్స్ నిర్మించిన మాడాక్ ఫిలిమ్స్ దీనికి నిర్మాత. ట్విస్ట్ ఏంటంటే డైలర్ ని నేరుగా ఓటిటి రిలీజ్ చేయాలనే ఆలోచనలో నిర్మాణ సంస్థ ఉందని ముంబై టాక్. అధికారిక ప్రకటన రాలేదు కానీ టాక్స్ బలంగా ఉన్నాయి. డైలర్ కన్నా ఎక్కువగా శ్రీలీల ఆశలు కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న సినిమా మీదున్నాయి. ఆషీకీ 3గా ప్రచారంలో ఉన్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో మంచి పాటలు, సైయారా స్థాయిలో రొమాన్స్, యూత్ ని ఆకట్టుకునే అంశాలు చాలా ఉన్నాయని వినికిడి. ఇది థియేటర్ రిలీజ్ అవుతుంది. దీంతో తనకు పెద్ద బ్రేక్ దక్కుతుందనే నమ్మకం శ్రీలీలలో ఉంది. కార్తీక్ ఆర్యన్ తో తన స్నేహం గురించి ముంబై మీడియాలో ఏవేవో ప్రచారాలు జరిగినా వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్తోంది. కాంబినేషన్ క్రేజ్ దృష్ట్యా అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న ఆషీకీ 3 మీద పెద్ద ఎత్తున బిజినెస్ జరగొచ్చని ఒక అంచనా. సో ప్రాక్టికల్ గా చూస్తే కార్తీక్ ఆర్యన్ తో చేసిన సినిమానే ముందు విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక తెలుగు విషయానికి వస్తే ధమాకా కాంబో రిపీట్ చేస్తూ రవితేజతో చేసిన మాస్ జాతర రెడీగా ఉంది. ఆగస్ట్ నుంచి వాయిదా వేసుకున్నాక కొత్త డేట్ ఇంకా ప్రకటించలేదు. ఏకంగా అక్టోబర్ కు వెళ్లిపోవచ్చనే ప్రచారం మొదలయ్యింది.

# ఇంగ్లండ్ క్రికెట్ ప్లేయర్ జో రూట్‌పై






**-సచిన్ ప్రశంసల వర్షం..**

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన టెస్ట్ పరుగుల రికార్డుకు దగ్గరగా ఉన్న ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ పై ప్రశంసల వర్షం కురిపించారు. రూట్‌ను మొదటిసారి చూసినప్పుడే అతను భవిష్యత్తులో ఒక గొప్ప ఆటగాడు అవుతాడని తాను ఊహించినట్లు వెల్లడించాడు. ప్రస్తుతం సచిన్ 15,921 పరుగులతో టెస్ట్ చరిత్రలో అగ్రస్థానంలో ఉండగా, రూట్ ఇప్పటివరకు 13,543 పరుగులు సాధించి, ఆ రికార్డుకు చేరువ అవుతున్నాడు. సోషల్ మీడియా వేదిక రెడిట్‌లో అభిమానులతో ముచ్చటించిన సచిన్‌ను ఒక అభిమాని రూట్ గురించి ప్రశ్నించాడు. దీనికి స్పందిస్తూ, '2012లో నాగ్‌పూర్‌లో రూట్ అరంగేట్రం చేసినప్పుడు నేను తొలిసారి చూశాను. అప్పుడే నా సహచరులకు, 'ఇదే భవిష్యత్ ఇంగ్లండ్ కెప్టెన్' అని చెప్పాను' అని సచిన్ గుర్తుచేసుకున్నారు. వికెట్‌ను అంచనా వేసే తీరు, స్ట్రైక్ రొటేట్ చేసే నైపుణ్యం రూట్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయని సచిన్ వెల్లడించారు. ఆ క్షణంలోనే అతను చాలా పెద్ద ఆటగాడు అవుతాడని నాకు అర్థమైంది' అని సచిన్ వివరించాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తన మాజీ సహచరుడు ఛటేశ్వర్ పుజారాను కూడా సచిన్ ప్రత్యేకంగా అభినందించారు. 'పుజారా, నువ్వు మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తుంటే జట్టులో అందరికీ ధైర్యం కలిగేది. నీ టెక్నిక్, ఓపిక, ఒత్తిడిలో నిలకడగా ఆడే తీరు జట్టుకు అమూల్యమైన బలం ఇచ్చాయి' అని ఆయన తెలిపారు.

# కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్లో



**-మీరాబాయి చానుకు గోల్డ్...**

అహ్మదాబాద్‌లో జరుగుతున్న కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లలో భారత వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను స్వర్ణ పతకం గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచారు. 48 కేజీల విభాగంలో పోటీపడిన ఆమె అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ఈ ఘనత సాధించారు. తన ప్రతిభతో ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ పోటీలో మీరాబాయి చాను మొత్తం 193 కేజీల బరువును ఎత్తి విజేతగా నిలిచారు. ఇందులో స్నాచ్ విభాగంలో 84 కేజీలు మరియు క్లీన్, జెర్క్ విభాగంలో 109 కేజీల బరువును అలవోకగా లిఫ్ట్ చేశారు. ఆమె ప్రదర్శన ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో నిలిచింది. ఈ విజయంతో ఆమె భవిష్యత్తులో జరగబోయే అంతర్జాతీయ పోటీలకు ఒక బలమైన పోటీదారుగా నిరూపించుకున్నారు. ఈ విభాగంలో రజత పతకం మలేషియాకు చెందిన ఐరీన్ హెన్రీకి దక్కింది. ఆమె మొత్తం 161 కేజీల బరువును ఎత్తి ద్వితీయ స్థానంలో నిలిచారు. కాంస్య పతకాన్ని వేల్స్ క్రీడాకారిణి నికోల్ రాబర్ట్స్ దక్కించుకున్నారు. ఆమె మొత్తం 150 కేజీల బరువును ఎత్తి మూడవ స్థానంలో నిలిచారు. మీరాబాయి చాను సాధించిన ఈ విజయం భారత క్రీడా రంగానికి ఒక గొప్ప ప్రోత్సాహాన్ని అందించింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# ఒంటరితనం తాలలేక వృద్ధుడి ఆత్మహత్య...




**చందుర్తి, ఆగష్టు 26 (మన వార్త )** చందుర్తి మండల కేంద్రానికి చెందిన పళ్ళ లాస్మయ్య (80) అనే వృద్ధుడు చందుర్తి శివారుల్లోని ఓ గుడిసెలో సోమవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మండల కేంద్రానికి చెందిన లాస్మయ్య భార్య గత కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయింది. అప్పటి నుండి ఒంటరిగా ఉంటున్న లాస్మయ్య, గత కొంత కాలంగా పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నాడు. సోమవారం రాత్రి ఇంటినుండి బయటకు వెళ్ళాడు. కుటుంబ సభ్యులు అతడి కోసం చుట్టుపక్కల గాలించిన దొరకలేదు. గ్రామ శివారుల్లోని మర్రి రాజు అనే రైతు పొలం లో గల గుడిసె లో సోమవారం రాత్రి ఉరి వేసుకున్నాడు. మంగళవారం ఉదయం 5 గంటలకు రాజు పొలం వద్దకు వెళ్లే సరికి ఉరి వేసుకుని కనిపించాడు. రాజు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. మృతుడి కుమారుడు పళ్ళ శంకర్ (55) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్సై జె.రమేష్ తెలిపారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి




**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ జిల్లా ఆగస్ట 26(మనవార్త ప్రతినిధి):** మండలంలోని వివిధ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల తహసీల్దార్ జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ,ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మండల వ్యాప్తంగా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని,అందులో ఎన్నిటిని ఆమోదించారని,ఎన్ని దరఖాస్తులు తిరస్కరణ అయ్యాయని తహసీల్దార్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వచ్చిన దరఖాస్తులలో ఏ ఏ కారణాల చేత తిరస్కరణ అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తిరస్కరణ అయిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులపై విచారణ చేయాలని,ఏయే ఆధారాలతో భూమిపై ఉన్నారనే వివరాలను విచారించాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని,ప్రతిరోజు పురోగతి ఉండాలన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం

**-పర్యావరణాన్ని రక్షించుకుందాం వరంగల్ సీపీ...**

**హనుమకొండ ఆగస్టు 26(మనవార్త ప్రతినిధి):** పర్యావరణ పరిరక్షణ కోసం పూజించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టితో చేసిన గణపతి



విగ్రహాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ రసాయనలతోని తయారుచేసిన గణేష్ విగ్రహాల ద్వారా వాతావరణం కాలుష్యం అవడంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని.రాబోవు తరాల వారికి స్వచ్ఛమైన వాతావరణ అందించేందుకుగాను మనవ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు చేద్దామని తెలపడంతో పాటు పోలీస్ కమిషనర్ సిబ్బందికివినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిసిపి అంకిత్ కుమార్,అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు తో పాటు ఏసీపీలు జితేందర్ రెడ్డి,వెంకటేష్,నాగయ్య, సురేంద్ర,ఆర్ఐలు సతీష్,శ్రీధర్,స్వర్జన్ రాజు ఆర్ఎస్ఐ శ్రవణ్ తో పాటు పరిపాలన విభాగం సిబ్బంది ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బాలిక మృతి పై తల్లి పిర్యాదు...




**-ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్..**

**ఇల్లంతకుంట ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం రంగంపేట గ్రామానికి చెందిన ఒక బాలిక 17 సంవత్సరాలు సోమవారం ఉదయం తన ఇంటిలో ఉండగా ఫిట్స్ మరియు గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతుందని ఆ బాలిక తండ్రి ఆమెను ఇల్లంతకుంట ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించినారు.అయితే అప్పటికే బాలిక మృతి చెందినదని అని డాక్టర్లు నిర్ధారించి అమ్మాయి శవాన్ని మార్చరిలో భద్రపరిచినారు.అయితే బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుగుతున్న క్రమంలో కుటుంబ సభ్యులు ఆ అమ్మాయి యొక్క మరణానికి కారణం ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పిల్లి వినోద్,జాషు,రంగంపేట గ్రామానికి చెందిన సతీష్ అను ఒక యువకుడు ఆ అమ్మాయిని బెదిరించి శారీరకంగా వాడుకున్నారని తదుపరి ఫిర్యాదు చేసినారు అన్నారు.మృతురాలు తాను కొన్ని రోజుల కిందట రాసుకున్న సూసైడ్ నోట్ కూడా లభించింది అన్నారు.తేదీ:26.8.25 మంగళవారం రోజున శవ పంచనామా మరియు పోస్టుమార్టం జరిగినది.కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం మరియు పోస్టుమార్టం నివేదిక ప్రకారం తదుపరి చర్యలు చట్ట ప్రకారం తీసుకొనబడతాయి అన్నారు

# అవొపా ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల వితరణ...





**జమ్మికుంట, ఆగష్టు 25(మనవార్త)** జమ్మికుంట అవొపా ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా సభ్యుల సహకారంతో పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల ఉచిత వితరణ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా అవొపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అవొపా సభ్యుల సహకారంతో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల ఉచిత వితరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అవొపా సభ్యులు ముక్కు రాజేశ్వరయ్య,నర్సన్న, బాదం సురేష్, జమ్మికుంట ప్రధాన కార్యదర్శి కొండ్ల నగేష్, ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు,కార్యవర్గ సభ్యులు పవన్, సురేష్,శరత్,సంతోష్, చంద్రశేఖర్, సుధాకర్ ,రమేష్ శివన్న మరియు అవపా సభ్యులు పాల్గొన్నరు.

# బలంగా పెరగాలంటే ఇవి తప్పనిసరి..



జుట్టు వేగంగా పెరగడానికి పోషకాహారం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. సరైన ఆహారం లేకపోవడం, ఒత్తిడి, మారుతున్న జీవనశైలి కారణంగా జుట్టు రాలడం సమస్య వేగంగా పెరుగుతోంది. పరిశోధన ప్రకారం, మన జుట్టులో 90శాతం ప్రోటీన్ అంటే కెరాటిన్‌తో తయారవుతుంది. శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు. 1. గుడ్డు - గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. జుట్టు నిర్మాణానికి ప్రోటీన్ అవసరం. అంటే కెరాటిన్. బయోటిన్ జుట్టును బలపరుస్తుంది. దాని కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తుంది. జింక్ నెత్తిమీద చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. 2. పాలకూర - పాలకూరలో ఫోలేట్‌తో పాటు ఇనుము, విటమిన్ ఎ, సి ఉంటాయి. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడం ద్వారా ఇనుము జుట్టు మూలాలను బలపరుస్తుంది. విటమిన్ ఎ, సి తలపై సహజ నూనె అంటే సెబమ్ ఏర్పడటానికి సహాయపడతాయి. ఇది జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది. 3. బెర్రీలు - స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కణాలను ఫ్రీ-రాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. జుట్టు విచ్ఛిన్నతను నిరోధించే కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి. 4. చేపలు - సాల్మన్, సార్డిన్ వంటి చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి, ప్రోటీన్లు లభిస్తాయి.. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. కొత్త జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తాయి. ఒమేగా-3 జుట్టు పొడిగా మారడానికి అనుమతించదు. 5. వాల్‌నట్స్ - వాల్‌నట్స్ ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, బయోటిన్‌లకు చాలా మంచి మూలం. అవి జుట్టు కణాలలో వాపును తగ్గిస్తాయి. బలాన్ని పెంచుతాయి. బయోటిన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. 6. క్యారెట్లు - క్యారెట్లలో బీటా-కెరోటిన్, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టుకు సహజమైన మెరుపును తెస్తాయి. విటమిన్ ఎ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు విరిగిపోకుండా, రాలకుండా నిరోధిస్తుంది. 7. విత్తనాలు -గుమ్మడికాయ, అవిసె, చియా వంటి విత్తనాలలో జింక్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తాయి. 8. బీన్స్ - బీన్స్ వంటి ఆహారాలు అంటే కిడ్నీ బీన్స్, చిక్‌పీస్, బ్లాక్ ఐడ్ బఠానీలు ప్రోటీన్, ఐరన్, బయోటిన్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శాఖాహారులకు జుట్టుకు ఉత్తమమైన ఆహారాలు. 9. చిలగడదుంప - చిలగడదుంపలో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఇది తల చర్మం సహజ తేమను కూడా నిర్వహిస్తుంది.

# ఈ ఆకు ప్రతిరోజూ ఆహారంలో చేర్చుకుంటే..



కొత్తిమీరలో విటమిన్ ఏ సీ, కెరోటినాయిడ్లు, పుష్కలం. ఈ పోషకాలతో పాటు డైటరీ ఫైబర్, ఐరన్, మాంగనీస్, కాల్షియం, విటమిన్ కె, ఫాస్పరస్ మొదలైన అనేక పోషకాలు ఉంటాయి. ఇంకా చాలా సంతృప్త కొవ్వు, 11 ముఖ్యమైన నూనెలు లినోలెయిక్ యాసిడ్ ఉంటుంది. లినోలెయిక్ యాసిడ్ ఉంటుంది ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అజీర్ణానికి కొత్తిమీర మంచి ఔషధం. ఈ ఆకు జీర్ణశక్తిని పెంచుతుంది. అంతేకాదు కడుపునొప్పి, కడుపుమంట లాంటివి ఉన్నవాళ్లు కూడా రోజు కొత్తిమీర తినడం వల్ల కడుపులో ఎలాంటి సమస్య ఉన్న పోతుంది. ఉదయాన్నే మలబద్ధకం సమస్యతో బాధపడే వాళ్ళు కొత్తిమీర నీళ్లు తాగితే ఆ సమస్య కాస్త తగ్గుతుంది. కొత్తిమీర తినడం వల్ల నిద్రలేమి, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయి. ఎందుకంటే.. కొత్తిమీరలోని విటమిన్ ఏ, సీ, ఈవిటమిన్ ఇ కళ్లకు చాలా మంచిది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొత్తిమీర ఇన్సులిన్‌ను నియంత్రిస్తుంది. కొత్తిమీర ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎల్‌డిఎల్ (చెడు) కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ,హెచ్‌డిఎల్ (మంచి) కొలెస్ట్రాల్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొత్తిమీరలో మంచి ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. కడుపు నొప్పి, విరేచనాలు, ప్రేగు కదలికలు, గ్యాస్ లేదా వికారం వంటి వివిధ జీర్ణ సమస్యలకు కూడా పని చేస్తుంది. కొత్తిమీరలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఫంక్షన్ ఆర్థరైటిస్ సంబంధిత నొప్పి నుండి ఎముకలను రక్షిస్తుంది. ఐరన్, విటమిన్ ఇ , విటమిన్ ఎ యొక్క పవర్‌హౌస్‌గా ఉండటం వల్ల ఇది చర్మానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. చర్మానికి మేలు చేస్తుంది.